RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 252 మంగళవారం జూలై 8 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH




# నేరేడుచర్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పై ప్రజలగోడు

-పెదలకు సొంతింటి కల నెరవేరుతుందా...
-గ్రామాలలో ఇండ్ల నిర్మాణం ఊపందుకుంది కానీ ఇంతవరకు ముగ్గు పోసే దిక్కు కూడాలేదు...
-కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ప్రచారం జోరుగానే సాగుతుంది.
-లిస్టులలో పేరు వచ్చిన సంతోషం కంటే ఇల్లు కూలగొట్టుకొని ఇంటి బయట కూర్చోవడం..
-అసలు నా పేరు లిస్టులో వచ్చింది కానీ ఇంతవరకు ముగ్గు కూడా పోయలేదు నా గోడు ఎవరికి చెప్పుకోవాలి..
-ఉత్తమ కుమార్ రెడ్డి సార్ మా గోస వినండి..
-మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గంలో నేరేడుచర్ల మండల కేంద్రంలో మెజార్టీ స్థానంగా నిలిచిందంటే ఉమ్మడి కల్లూరు లాల్ లక్ష్మీపురం గ్రామం.
-లాల్ లక్ష్మీపురం గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా రావాలి.
బిలాల్ లక్ష్మీపురం గ్రామంలో పేర్లు చెప్పుకుంట పోతే ఎంతోమంది నిరుపేదలు ఉన్నారు కాబట్టి గ్రామ పంచాయతీకి 100 ఇండ్లు కేటాయించాలి అని ప్రజల ఆశాభావం ఫస్ట్ విడత లో నాలుగు ఇండ్లకే పరిమితమైన, రెండో విడతలైన దక్కాలని ప్రజలలో పెద్ద ఎత్తున గుసగుసలు.
-గతంలో కల్లూరు లాల్ లక్ష్మీపురం గ్రామం ఉమ్మడిగా ఉండడంతో అభివృద్ధి చేసుకోలేకపోయాము అని ప్రజల ఆవేదన
-గత కొన్ని సంవత్సరాల నుండి కలిసి ఉండడంతో లాల్ లక్ష్మి పురం గ్రామం నుంచి ఏ ఒక్కరికి సర్పంచ్ గా అవకాశం దక్కలేదు
-అర్హులైన నిరుపేదలకు ఇల్లు కచ్చితంగా కేటాయించాలి, ప్రభుత్వం నుండి వచ్చిన పథకాలు ఎవరైతే నిరుపేదలు ఉన్నారో అసలైన లబ్ధిదారులకు కేటాయించాలి, అని ప్రజల వ్యక్తం చేస్తున్నారు.

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:హుజూర్ నగర్ నియోజకవర్గంలో మండల పరిధిలో ఉన్న గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది కానీ ఆ గ్రామములో కొంతమంది నిరుపేదలు ఉన్న అందరికీ రాకుండా కొంత మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల పేరు లిస్టులో వచ్చింది అన్న సంతోషంతో రేకులతో కట్టుకున్న ఇల్లు కూడా కూల్చడం జరిగింది లిస్టులో గత నాలుగు నెలల క్రితం వచ్చింది ఇండ్ల నిర్మాణం చేసుకుందామంటే ఇంతవరకు అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు అసలు మా గోడు ఎవరికి చెప్పుకోవాలని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై అధికారుల స్పందించి మాకు కావలసిన వసతులు సమకూర్చాలని మేం ఆకాంక్షిస్తున్నాము..

## లాల్ లక్ష్మీపురం వాసుల ఆవేదన

నేరేడుచర్ల మండలం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన లాల్ లక్ష్మీపురం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఇండ్ల కోసం నిరుపేదలైన ప్రజలు ఎదురుచూపు, గత ప్రభుత్వం లో నోచుకోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజా ప్రభుత్వంలో కూడా లబ్ధిదారులకు అందని ఇండ్లు 4ఇండ్లకు మాత్రమే పరిమితం అని చేతులు దులిపేసుకున్నారు. లాల్ లక్ష్మి పురం గ్రామానికి 100 కి పైగా ఇల్లు రావాలని గ్రామం అభివృద్ధి చెందాలీ ప్రతి ఒక్కరూ ఎవరైతే ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారో వాళ్లకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు కచ్చితంగా ప్రభుత్వం ఇవ్వాలని కోరుకుంటున్నారు..

